స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 57 | గురువారం, 16 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 57 | THURSDAY, JULY 16, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## బ్రిక్స్ దేశాల మంత్రులతో సీఎం భేటీ

- ఫలక్‌నుమా ప్యాలెస్‌లో అధికారిక విందు
- అంతర్జాతీయ వేదికపై తెలంగాణ పెట్టుబడి, ఉపాధి అవకాశాలపై చర్చలు

2





# ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

- అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- చందనవెల్లిలో మరో 98ఎకరాలు అమెజాన్‌కు కేటాయించిన ప్రభుత్వం

హైదరాబాద్, జులై15 (వార్త వేదిక సూర్య):

భారత్ ఫ్యూచర్ సిటీకి మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అమెజాన్ ప్రతినిధులు అనురాగ్, విక్రంకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు : 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం చేరుకుంటామని, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం చేరుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ లక్ష్యమని, ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పని చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, తెలంగాణకి వచ్చే పెట్టుబడులపై ప్రతినెలా సమీక్ష చేస్తున్నామని వెల్లడించారు. రాష్టానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా మిగతా 2లో..



## పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా ప్రోత్సాహం

- గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం
- దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం

2

# సంక్షేమమే లక్ష్యం

## అంగన్‌వాడీల్లో నాణ్యతకు పెద్దపీట

- వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం
- నాసిరకం సరుకులు సరఫరా చేస్తే బ్లాక్‌లిస్ట్
- మహిళా ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధకు మంత్రి సీతక్క పిలుపు



హైదరాబాద్ ప్రతినిధి, జూలై 15 (వార్తా వేదిక సూర్య):

బాలల సమగ్ర అభివృద్ధి, మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. సచివాలయంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పోషకాహార పంపిణీ, టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్), అంగన్‌వాడీ తొలిము ద్ద (బ్రేక్‌ఫాస్ట్) పథకం, కొత్త భవనాల నిర్మాణం, మౌలిక వసతులు, నియామకాలు, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై మం త్రి సమగ్రంగా సమీక్షించారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు, పాలు తదితర పోషకాహార సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. జిల్లా అధికారులు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించాలని, అక్కడే భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల హాజరు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 'అమ్మ మాట–అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విజయవంతమైన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మంజూరైన 2,500 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, అవసరమైతే మరో 2,500 నుంచి 3,000 భవనాలకు చర్యలు చేపడతామని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అంకితభావంతో పనిచేసే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, అధికారులను ఆగస్టు 15న సన్మానిస్తామని వెల్లడించారు. అంతకుముందు తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆరోగ్య సమస్య తీవ్రంగా మారిన తర్వాత కాకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందస్తు జాగ్రత్తే మేలు అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని మహిళా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కుటుంబం, సమాజం ఆరోగ్యానికి కూడా ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

- స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్
- సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ
- కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం
- క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్



మహబూబ్‌నగర్, జూలై15 (వార్త వేదిక సూర్య):

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్‌1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను మిగతా 2లో..



# సర్ గడువు పొడిగింపు

- ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ తుది గడువును అగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం
- ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన
- ఆగస్టు 10నుంచి సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో సర్ నమోదు ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని మిగతా 2లో..

## రూ.1.27 లక్షల కోట్లతో

# సెమీకాన్ 2.0

- కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- వారణాసిలో రెండు మెగా ఎలివేటెడ్ కారిడార్లకు గ్రీన్ సిగ్నల్
- యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లక్ష్యంగా జాతీయ పెట్టుబడి విధానం
- మొబైల్ తయారీకి భారీ ప్రోత్సాహం
- రూ.10వేల కోట్లతో ఎన్‌హెచ్ 31కారిడార్



న్యూఢిల్లీ, జులై 15: దేశంలో తయారీ, మౌలిక వసతులు, వ్యవసాయం, రైల్వే రంగాలకు ఊతమిచ్చేలా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఏడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మొత్తం రూ.2,19,353 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపనున్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ, రవాణా మౌలిక వసతులు, యూరియా ఉత్పత్తి, మొబైల్ తయారీ రంగాల్లో దీర్ఘకాలిక ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. దేశ అభివృద్ధికి అవసరమైన కీలక రంగాల్లో పెట్టుబడులను పెంచడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ నిర్ణయాల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. క్యాబినెట్ ఆమోదించిన నిర్ణయాల్లో అత్యంత ప్రాధాన్యం మిగతా 2లో..

# రైతాంగానికి మౌలిక వసతులే లక్ష్యం

- గిడ్డంగుల విస్తరణతో పాటు సీతారామ ప్రాజెక్టు వేగవంతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల వేర్‌హౌసింగ్ సామర్థ్యం
- సీతమ్మసాగర్ పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జూలై 15 ( వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో రైతులకు ఆధునిక గిడ్డంగుల సౌకర్యాలను విస్తరించడంతో పాటు సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి ప్రయోజనాలను త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం సమాంతరంగా చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, హాకా కార్పొరేషన్‌ల పనితీరుపై సమీక్ష నిర్వహించిన అనంతరం, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో సమావేశమై సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ ప్రాజెక్టు పెండింగ్ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న నిల్వ సామర్థ్యానికి అదనంగా వచ్చే రెండేళ్లలో మిగతా 2లో..

## మేడిగడ్డపై కేంద్రం తీరు

# దారుణం

- ఎన్‌డిఎస్‌ఏ రిపోర్టుపై మండిపాటు
- పోలవరం విషయంలో ఒకలా.. ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- సిబిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి
- వచ్చే ఏడాది తెలంగాణలో పాదయాత్ర చేస్తా
- డీలిమిటేషన్ బిల్లులో దక్షిణాది 24శాతం కొనసాగాలి
- యథావిధిగా దక్షిణాది వాటా ఉంటే బిల్లుకు మద్దతిస్తాం..
- 73 సార్లు ఢిల్లీకొచ్చిన రేవంత్ రెడ్డి.. 73 పైసలైనా తీసుకొచ్చాడా?
- తెలంగాణలో బీజేపీకి అవకాశం లేదు

ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



న్యూఢిల్లీ, జులై 15-(వార్త వేదిక సూర్య):

గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. ఢిల్లీలో విడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో విడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎసఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎసఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర మిగతా 2లో..



## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాలు

- తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే మహోత్సవం 'ఆషాడ బోనాలు
- అమ్మవార్ల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో వర్షాభావం తొలగాలి
- బోనాల పండువగా నిర్వహించేందుకు రూ.20కోట్లు కేటాయింపు
- 16న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం
- రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 57
గురువారం
16 జులై, 2026

## 'సర్' గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాలో సర్‌పై అవగాహన లేక మందకోడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే ప్రక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. ముసాయిదా జాబితా విడుదలైన అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు'చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది. ప్రజలు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చే ఈ అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి పూర్తి స్థాయి పరిష్కార ప్రక్రియను అధికారులు ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ అంతా ముగిసిన తర్వాత అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా ప్రకటించనున్నారు.

## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాలు పండుగ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణకు ప్రత్యేకమైన శక్తి ఆరాధనా పండుగ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఆషాడ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ కేవలం ఒక ఉత్సవం కాదు, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక మహోత్సవం అని మంత్రి సురేఖ అన్నారు. జూలై 16 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్'మల్కాజిగిరి జిల్లాల్లోని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సుమారు 3వేలకు పైగా దేవాలయాల్లో అట్టహాసంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి సురేఖ తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా'జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, లౌకిక స్ఫూర్తిని చాటుతాయని మంత్రి పేర్కొన్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ప్రారంభమై, ఆగస్టు 13 న హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలోని అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం ఘటాల నిమజ్జనంతో ముగుస్తాయని మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్రం నలుమలల నుంచి లక్షలాదిగా భక్తులు బోనాల ఉత్సవాల్లో పాల్గొనే పరిస్థితుల నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ యేడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయించడం పై మంత్రి సురేఖ వారికి కృతజ్ఞతలు తెలి పారు.

## రైతాంగానికి మౌలిక వసతులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల వేర్‌హౌసింగ్ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే 48 కొత్త గోదాముల నిర్మాణం కొనసాగుతోందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో 32 గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొత్త గోదాముపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసి విద్యుత్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు అదనపు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గిడ్డంగులన్నింటినీ ఒకే సమన్వయ వ్యవస్థలో నిర్వహించి ఖర్చులు తగ్గించాలని, జిల్లా వారీగా వచ్చే 20 సంవత్సరాల గిడ్డంగుల అవసరాలపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని సూచించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో గోదాముల నిర్మాణం చేపట్టి, నిల్వ ఉత్పత్తుల నాణ్యతను కాపాడే శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో జరిగిన సమావేశంలో సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తున్నామని తుమ్మల తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మరు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ'కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, సిఎం సంజయ్ జాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా ప్రోత్సాహం

మహబూబ్‌నగర్, జూలై15 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచి వుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగు|?ర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గత ప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు.

కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవస రం ఉంది.. కాలుష్య నియంత్రలో ఈవీవెహికిల్స అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.. ఇందు లో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటం మ హిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్‌ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమురు బిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలను దత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు, ఏటీసీ సెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్‌ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్‌లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమురు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలు జరుగుతున్నాయి..

# బ్రిక్స్ దేశాల మంత్రులతో సీఎం భేటీ

హైదరాబాద్, జూలై 15 ( వార్తా వేదిక సూర్య )




హైదరాబాద్‌లో జరుగుతున్న బ్రిక్స్ కార్మిక, ఉపాధి మంత్రుల సదస్సు–2026, బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం సమ్మిట్ సందర్భంగా ఫలక్నుమా ప్యాలెస్‌లో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన అధికారిక విందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా, ఇండోనేషియా, చైనా, రష్యా, ఇరాన్, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రెజిల్ దేశాల మంత్రులను సీఎం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, డీజీపీ సీవీ ఆనంద్, కార్మిక శాఖ కార్యదర్శి హరిచందనతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బ్రిక్స్ దేశాల ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమైన ఈ విందు కార్యక్రమం ద్వారా తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించడంతో పాటు పెట్టుబడులు, ఉపాధి, పారిశ్రామిక భాగస్వామ్య అవకాశాల విస్తరణకు దోహదపడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# చిన్న రైస్‌మిల్లర్లు, సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాటం ఉధృతం

23 అసెంబ్లీ నియోజకవర్గాలకు తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జీల నియామకం
బీసీలకు పెద్దపీట
ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు
జూలై 20 నుంచి నిరవధిక దీక్ష హెచ్చరిక

హైదరాబాద్, జూలై 15 ( వార్తా వేదిక సూర్య )

చిన్న రైస్‌మిల్లర్లు, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లో చిన్న రైస్‌మిల్లర్ల ప్రతినిధులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, పెద్ద రైస్‌మిల్లర్ల విషయంలో ప్రభుత్వం మౌనం పాటిస్తూ, చిన్న మిల్లర్లపై మాత్రమే కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఇదే సందర్భంగా పార్టీ సంస్థాగత విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని 23 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నియామకాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, తరుగు పేరుతో జరిగిన అవకతవకలు, బియ్యం విక్రయాల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వేల కోట్ల రూ పాయల బకాయిలు ఉన్న పెద్ద రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా, రూ.10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బకాయిలు ఉన్న చిన్న మిల్లర్లపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం అన్యాయ మని అన్నారు. చిన్న రైస్‌మిల్లర్లకు ఒకేసారి పరిష్కారంగా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అమలు చేయాలని, పెద్ద మిల్లర్లకు ఇచ్చిన షరతులనే చిన్న మిల్లర్లకూ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సింగరేణి కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల విష యంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చే యాలని కవిత డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డును నెలకు ఒకసారి కచ్చితంగా నిర్వహించా లని, పెండింగ్‌లో ఉన్న అన్ని డిపెండెంట్ ఉద్యోగాలు పూర్తయ్యే వరకు నెలకు రెండుసార్లు సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 20లోపు ప్రభు త్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించకపోతే తాను నిర వధిక దీక్షకు దిగుతానని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన రాజీపడబోద ని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి అభి వృద్ధికి మరింత సహకారం అందించాలని, బొగ్గు గనులు, వేజ్‌బోర్డు, పన్ను మినహాయింపుల వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా తొలి విడతలో 23 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను నియమించినట్లు కవిత ప్రకటించారు. వీరిలో సగానికి పైగా బీసీ నాయకులకు అవకాశం కల్పించడం ద్వారా రాజకీయాల్లో సామాజిక న్యాయానికి తెలంగాణ రక్షణ సేన కట్టుబడి ఉందని తెలిపారు. ఐదుగురు ఎస్సీ, ఎస్టీ నాయకులకు కూడా బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు.

## రూ.1.27 లక్షల కోట్లతో సెమీకాన్ 2.0

(మొదటి పేజీ తరువాయి)

పొందింది సెమీకాన్ 2.0 ప్రోగ్రామ్. ఇందుకోసం రూ.1,27,500 కోట్ల నిధులను కేటాయించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు లేదా చిప్‌లకు భారీ డిమాండ్ ఉంది. మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆటోమొబైల్ పరిశ్రమ, రక్షణ రంగం వంటి అనేక విభాగాలు చిప్‌లపైనే ఆధారపడి ఉన్నాయి. ఇప్పటివరకు భారత్ చిప్‌ల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ఇప్పటికే సెమీకం డక్టర్ మిషన్ ప్రారంభించింది. ఇప్పుడు రెండో విడతగా తీసుకొచ్చిన సెమీకాన్ 2.0 ద్వారా చిప్ డిజైన్, తయారీ, పరి శోధన, ప్యాకేజింగ్, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయాల ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అమలుతో దేశంలో దా దాపు రూ.4లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించవచ్చ ని కేంద్రం అంచనా వేస్తోంది. అంతేకాకుండా భారత్‌ను ప్ర పంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేం దుకు ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. క్యాబినెట్ తీసు కున్న తొలి రెండు నిర్ణయాలు వారణాసి నగరానికి సంబంధిం చినవే. వేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేం దుకు రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మొదటి ప్రాజెక్టుగా వరుణా నది వెంట 6/4 లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. దీనికి రూ.10,998 కోట్ల వ్యయం అవుతుంది. వారణాసి రింగ్ రోడ్‌ను జాతీయ రహదారి–31తో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు మొత్తం 43.21 కిలోమీటర్ల మేర నిర్మించబడుతుంది. రెండో ప్రాజెక్టుగా గంగా నది వెంట 6 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.14,448 కోట్లుగా అంచనా వేశారు. ఈ రెండు కారిడార్లు పూర్తయితే వారణాసిలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా పర్యాటక, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతమివ్వనున్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి కేంద్రం మరో కీలక నిర్ణయం తీసు కుంది. దేశాన్ని యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా మార్చేందుకు ''నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ ఫర్ యూరియా–2026'కు ఆమోదం తెలిపింది. ప్రస్తుతం దేశంలో ఎరువుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో యూరియా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం అవసరమని కేంద్రం భావిస్తోంది. ఈ విధానం ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, రైతులకు ఎరువుల సరఫరాను మరింత స్థిరంగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయానికి ప్రత్యేక ఆర్థిక కేటాయింపు లేకపోయినా, భవిష్యత్ పెట్టుబడులకు మార్గం సుగమం చేయనుంది. దేశంలో సరుకు రవాణా, ప్రయాణికుల రాకపోకలను మరింత వేగవం తం చేసేందుకు కేంద్రం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఒడిశాలోని పరదీప్–హరిదాస్‌పుర్ రైల్వే మార్గం డబ్లింగ్ పనులకు రూ.2,542 కోట్ల వ్యయాన్ని ఆమోదించింది. దీంతో పోర్టు ప్రాంతాల నుంచి సరుకు రవాణా మరింత సులభతరం కానుంది. అలాగే దంగోపోసి–రాజ్‌ఖర్సవాన్ మధ్య నాలుగో రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 1,365 కోట్ల పెట్టుబడికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే తూర్పు భారతదేశంలో రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగనుంది.

### మొబైల్ తయారీకి రూ.62,500 కోట్ల ప్రోత్సాహం

దేశీయ తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రం మొబైల్ ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్ (ఎంపీఎంఎస్) లేదా పీఎల్ఐ 2.0 పథకానికి రూ.62,500 కోట్లతో ఆమోదం తెలిపింది. ఒకప్పుడు మొబైల్ ఫోన్ల కోసం దిగుమతులపైనే ఆధారపడిన భారత్, ప్రస్తుతం ప్రపంచంలోనే ప్రధాన స్మార్ట్‌ఫోన్ తయారీ కేంద్రాల్లో ఒకటిగా ఎదుగుతోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 300కు పైగా మొబైల్ తయారీ యూనిట్లు పనిచేస్తున్నాయి. 2024–25లో భారత్ నుంచి రూ.2.62 లక్షల కోట్ల విలువైన స్మార్ట్‌ఫోన్లు ఎగుమతి అయ్యాయి. వీటిలో యాపిల్ ఫోన్ల వాటా అధికంగా ఉంది. అలాగే దేశీయ మొబైల్ తయారీ విలువ 2019–20లో రూ.2.14 లక్షల కోట్లుగా ఉండగా, 2024–25 నాటికి రూ.5.5 లక్షల కోట్లకు పెరిగింది. కొత్త పీఎల్ఐ 2.0 పథకం ద్వారా మరిన్ని కంపెనీలు భారత్‌లో తయారీ యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.ఈ కథనాన్ని మరింత విశ్లేషణాత్మకంగా లేదా టీవీ బులెటిన్ శైలిలో కూడా మార్చవచ్చు.

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ విడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980 వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎ'లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు వికు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా వికు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ఎ'లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. సీసీఐ సాధన సమితి చేస్తున్న పోరాటం అభినందనీయం. మేం కూడా దీన్ని మళ్లీ నడపాలని కోరికతోనే ఉన్నామని కేంద్రమంత్రి అన్నారని కేటీఆర్ వెల్లడించారు. దాదాపు 230 ఎకరాలు అక్కడ ల్యాండ్ ఉన్నది. ఒక 770 ఎకరాలు ప్రైవేట్ పట్టా ల్యాండ్ కంపెనీకి ఉంది. అట్లాగే 1500పై చిలుకు ఎకరాలు లీజ్ ల్యాండ్ ఉంది. మరి 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ఫ్యాక్టరీతో పెడితే బాగుంటదన్నారు.






## "ఓటు హక్కు..ప్రజాస్వామ్యానికి మహా శక్తి"

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 15(వార్త వేదిక సూర్య)

"ఓటు హక్కు..ప్రజాస్వామ్యానికి మహా శక్తి" అని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్ఓ అఖిలతో కలిసి నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎస్ఐఆర్ దరఖాస్తులను స్వీకరించారు. అలాగే ఓటర్ల వివరాలను పరిశీలించి, ఓటరు గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ) వివరాలను ధృవీకరించడంతో పాటు కొత్త నమోదు, సవరణలు, చిరునామా మార్పులు మరియు ఇతర వివరాల నవీకరణకు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

## జోనల్ కమిషనర్ తో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల భేటీ

సికింద్రాబాద్, జూలై 15(వార్త వేదిక సూర్య)



ఈ మేరకు మారేడ్‌పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ మంగ తాయారు ను మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మర్యాద పూర్వకంగా కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాలనీల్లో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, అభివృద్ధి పనుల పురోగతి, నిధుల కేటాయింపు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై చర్చించారు.అలాగే ఇప్పటికే ప్రతిపాదించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, పనులు వెంటనే ప్రారంభించేలా సంబంధిత ఇంజినీరింగ్ విభాగాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దినికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తెలిపారు.

## బస్తీ సమస్యలు--బోనాల ఏర్పాట్లపై ఎమ్మెల్యేకు వినతి

### రోడ్లు, వీధి దీపాలు, ఆలయాల సౌకర్యాల కల్పనకు విజ్ఞప్తి

రాజేంద్రనగర్, జులై 15 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్ బస్తీల్లో నెలకొన్న సమస్యలు, రానున్న బోనాల పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో బస్తీల్లో రోడ్ల దుస్థితి, వీధి దీపాల కొరతను ప్రస్తావిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అలాగే బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు, ఆలయాల అలంకరణ, విద్యుదీకరణ పనులకు ప్రభుత్వ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ బస్తీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, బోనాల పండుగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ దన్ను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్, బాబురావు, గోపాల్, అనంతం పాల్గొని కాలనీల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

# ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి జూలై 15 (వార్త వేదిక సూర్య)

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ గారి జన్మదిన వేడుకలు ఈరోజు కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ (చీఖచీ=) గార్డెన్స్ లో అపూర్వ జనసందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కమ్మ సంఘం నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై రమేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో రమేష్ గారిని ఘనంగా సత్కరించారు. కార్యకర్తల జైకారాలు, శుభాకాంక్షలతో ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్స్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కమ్మ సంఘం నాయకులు శ్రీ బండి రమేష్ గారిని ఘనంగా సన్మానించారు. కమ్మ సమాజానికి చేస్తున్న సేవలు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాజ అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ శాలువా కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో శ్రీ బండి రమేష్ గారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

అనంతరం శ్రీ బండి రమేష్ గారు మాట్లాడుతూ, తనపై చూపుతున్న అపారమైన ప్రేమ, ఆదరణ, అభిమానానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదినాన్ని కేవలం సంబరంగా కాకుండా ప్రజా సేవకు మరింత అంకితమయ్యే సంకల్ప దినంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం, కేక్ పంపిణీ, పేదలకు పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగి, ఎన్‌కేఎన్ఆర్ (చీఖచీ=) గార్డెన్స్ ప్రాంగణం వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఈ వేడుకలు శ్రీ బండి రమేష్ గారి ప్రజాదరణకు, ఆయనపై కార్యకర్తలు మరియు ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలిచాయి.

# బాలానగర్ లో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి జూలై 15 (వార్త వేదిక సూర్య)

టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, ప్రజా నాయకుడు శ్రీ బండి రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కె. పుష్పారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, జిల్లా అధికార ప్రతినిధి మధుమోహన్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి బండి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, బండి రమేష్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షులు రేణుక, సాయి భారతి, సుగుణ, ఊర్మిళ్ల, పద్మావతి, శ్వేతా, ఇందిరా, కూకట్పల్లి కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, శ్రీకాంత్ గౌడ్, రవి ముదిరాజ్, దండు రవి గౌడ్, కుమార్, జల శివ, సత్యపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్ మార్పు!

**- 2026 అక్టోబర్ 1 అర్హత తేదీగా సవరించిన ఈసీ**

**- ఆగస్టు 3 వరకు బీఎల్ఓల ఇంటింటి సర్వే..**

**అక్టోబర్ 12న తుది జాబితా విడుదల**

**- రాజకీయ పార్టీలకు లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని ఆదేశం**

రాజేంద్రనగర్, జులై 15 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్రంలో ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత ప్రమాణంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) కార్యక్రమ షెడ్యూల్‌ను సవరిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ప్రక్రియను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ వర్గాలు వెల్లడించాయి.

సవరించిన నూతన కాలపట్టిక ప్రకారం.. బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 3 వరకు పొడిగించారు. అనంతరం ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు. అదే రోజు నుంచి సెప్టెంబర్ 9 వరకు ముసాయిదాపై ప్రజల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల దరఖాస్తులను స్వీకరిస్తారు. స్వీకరించిన దరఖాస్తులు, అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా


भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION OF INDIA

No.23/2026-ERS (Vol-II) Dated: 15th July, 2026.

To,
The Chief Electoral Officer,
Telangana,
Hyderabad

Subject:- Special Intensive Revision (SIR) of Electoral Roll w.r.t. 01.10.2026 as the qualifying date-Revised Schedule-regarding.

Sir,

I am directed to refer to the Commission's order No. 23/2025-ERS (Vol.II) dated 14.05.2026, related to schedule of the Special Intensive Revision and your request vide letter no. 868/Elecs.B/B1/2026-59 dated 15.07.2026, and to state that the Commission has decided to revise the said schedule for Telangana as below-

| Sl. No. | Revision Activities | Revised Schedule |
|---|---|---|
| 1. | House to house visits by BLOs | 25.06.2026 to 03.08.2026 |
| 2. | Rationalization/ Re-arrangement of Polling Stations | 03.08.2026 |
| 3. | Draft Publication | 10.08.2026 (Monday) |
| 4. | Period for filling claim & objections | 10.08.2026 to 09.09.2026 |
| 5. | Notice Phase/Disposal of claims & objections | 10.08.2026 to 08.10.2026 |
| 6. | Final publication | 12.10.2026 (Monday) |

2. All the officials/officers concerned shall be informed of the Commission's above decision and wide publicity of the modified schedule shall be made through all available media. Political Parties shall also be informed of the modified schedule in writing.

Yours faithfully,
(SANDEEP KUMAR)
UNDER SECRETARY

Copy to: Chief Secretary, Telangana

పరిశీలించి, వాటి పరిష్కార ప్రక్రియను సెప్టెంబర్ 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయనున్నారు. అన్ని ప్రక్రియలు ముగిసిన అనంతరం అక్టోబర్ 12న రాష్ట్ర తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురించనున్నారు.

ఈ సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని జిల్లా ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలతో పాటు సంబంధిత సిబ్బంది అందరికీ తక్షణమే తెలియజేయాలని కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సందీప్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల ప్రతిని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారు.

?కొత్త షెడ్యూల్‌పై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించేలా అందుబాటులో ఉన్న అన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు సవరించిన షెడ్యూల్ వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలని స్పష్టం చేశారు. అర్హులైన యువతీయువకులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

## "నేటి ధృవీకరణ... రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ."

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, జూలై 15(వార్త వేదిక సూర్య)

"నేటి ధృవీకరణ... రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణమని" బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అన్నారు. బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయుకులు మల్లేష్, స్వర్గం బాబురావు, జానకిరామ్, వినోద్, ఉమ శంకర్, చారి, ఇలియాస్, యదా క్రాంతి, జీవన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.





## ఆషాడం తొలిరోజు గోల్కొండలో మహంకాళి, జగదాంబ అమ్మవార్ల దర్శనం చేసిన ఆడికే మహేందర్

రాజేంద్రనగర్, జులై 15 ( వార్త వేదిక సూర్య ) :

ఆషాడ మాసం తొలి రోజున గోల్కొండలోని శ్రీ మహంకాళి అమ్మవారు, శ్రీ జగదాంబ అమ్మవార్లను ఆడికే మహేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణలో బోనాల వేడుకలు వైభవంగా జరగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆషాడ మాసం సందర్భంగా గోల్కొండలో ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

## ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, పుట్టగల జగన్, ను సన్మానించిన మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉప అధ్యక్షుడు వత్తుల నారాయణ, కప్పల రాజు

మహేశ్వరం జులై 15 వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల్ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన గారి లక్ష్మారెడ్డి, సమక్షంలో రంగారెడ్డి జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్,ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు పుట్టగల్ల జగన్,ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సి సెల్ ఉప అధ్యక్షుడు వత్తుల నారాయణ, తుక్కుగూడ పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు కప్పల రాజు, మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ శ్రీ స్వామి , మహేశ్వరం మండలం ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లెపాక జంగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనరు,

## కెఎల్ఆర్ సహకారంతో కోళ్ల పడకల్ గ్రామం అభివృద్ధి

### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని సన్మానించిన కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్

మహేశ్వరం జులై 15 వార్త వేదిక సూర్య



మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ పేదల ఆశాజ్యోతి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, నీ మర్యాదపూర్వకంగా కలిసి కోళ్లపడకల్ నుండి ఎస్పీ పల్లి వెళ్లే రోడ్డు వేసిన మూడో వార్డు సభ్యులు సవమొల్ల స్వప్న రమేష్,తో కలిసి, మన కోళ్లపడకల్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి ముఖ్యంగా మంచి నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి కొరత లేకుండా చూడాలి అని కెఎన్ఆర్ , దృష్టికి తీసుకు పోయారు,త్వరలో పెండింగ్లో ఉన్న పనులను అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్లులకు నిధులు మంజూరు చేయాలి అని కోరరు,,

## రైతుల పోరాటానికి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మద్దతు

### శంషాబాద్‌లో భూముల సేకరణపై నిరసన

రాజేంద్రనగర్, జులై 15 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండలం బహదుర్గూడ పరిధిలో రైతుల నుండి భూములను లాక్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్థానిక రైతులు వ్యతిరేకిస్తున్నారు. రైతులకు అన్యాయం జరగకుండా వారు చేపట్టిన నిరసన కార్యక్రమానికి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మద్దతు ప్రకటించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని, ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బాధిత రైతులు వందలాదిగా తరలివచ్చి భూసేకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పోరాటాన్ని ఇంతటితో ఆపబోమని, రైతులకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో స్థానిక ప్రజలతో పాటు పెద్ద సంఖ్యలో రాజకీయ, సామాజిక నేతలు భాగస్వాములయ్యారు. 118 డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, 119 డివిజన్ అధ్యక్షుడు కోణమొల్ల శ్రీనివాస్, మరియు ముఖ్య నేత చెక్కల ఎల్లయ్య 118, 119 డివిజన్ల కోఆర్డినేటర్ బుచ్చి రెడ్డి, నేతలు రాజేందర్, పరంధాములు, రాహుల్, జనార్ధన్, మల్లేష్ ముదిరాజ్, పరమేశ్వరి, చరణ్, అర్జున్, సాగర్, వెంకట్ రెడ్డి, హనుమంతు, శ్రీకాంత్, రాచమల్ల రమేష్, గౌస్, మురళి గౌడ్, దీపక్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 57
గురువారం
16, జూలై 2026

# మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం

**చదువు, క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్**

**జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపు**

**యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో డ్రగ్ ఫ్రీ తెలంగాణ**

**తెలంగాణ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్**




నల్లగొండ బ్యూరో, జులై 15 (వార్తా వేదిక సూర్య )

మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) బుధవారం నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలు, ఇతర ఆసక్తి ఉన్న అంశాలలో రాణించడానికి కృషి చేయాలని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదవాలని కోరారు. వివిధ రంగాలలో ఉన్నతస్థానాలకు ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. అవగాహన, నివారణ, సరైన నిర్ణయాలు తీసుకోవడమే డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలని ఆయన పేర్కొన్నారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలిచి, వారు గౌరవప్రదంగా తిరిగి సమాజంలో కలిసిపోయేలా సహాయం చేయాల్సిన ప్రాధాన్యతను ఆయన గుర్తుచేశారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. సీబీసీ సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ పోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు డ్రగ్స్ కట్టడికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుందని డీఎస్పీ వివరించారు. డ్రగ్స్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, వ్యసనపరులకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించడం ఇందులో ప్రధానమైనవని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత భారత స్వప్నాన్ని సాకారం చేసేందుకు పౌరులంతా అప్రమత్తంగా ఉంటూ, డ్రగ్స్ వ్యతిరేక చర్యలకు చురుగ్గా మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తెలంగాణ ఈగల్ ఫోర్స్ లో వాలంటీర్లుగా చేరాలని కోరారు. మైభారత్ (నెహ్రూ యువ కేంద్రం) జిల్లా యువజన అధికారి ఎం.గౌతం రెడ్డి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు, కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అదనపు ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్‌తోపాటు ప్రైజ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాజాత బృందంతోపాటు యక్షగానం బృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా బోధన సిబ్బంది విద్యాసాగర్, అజయ్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## నూతన పెన్షన్ విధానం ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధ రించాలి

**యూనియన్ అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ**

నల్లగొండ బ్యూరో, జులై 15 (వార్తా వేదిక సూర్య )

టి.ఎస్.సి.పి.ఎస్.ఇ.యు ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు కోరుతూ చేపట్టిన జనజాగరణ యాత్ర బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. పానగల్ ఫ్లైఓవర్ చౌరస్తా నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ తీయడం జరిగింది..తరువాత మంత్రి క్యాంపు కార్యాలయం లో ఇంచార్జ్ కి సిపిఎస్ రద్దు కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినందువలన నూతన పెన్షన్ విధానం ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధ రించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఆగస్ట్ 23 వ తారీఖున చలో హైదరాబాద్ పేరున భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు, సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ దానికి హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శి సోమనాథ్, రాష్ట్ర కార్యదర్శి అనిల్,రాష్ట్ర నాయకులు వెంకట్, మన్నూరు అంజన్,జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా నాయకులు పుల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ డీసీసీ కి ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు

దేవరకొండ జూలై 15 (వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణంలో నూతనంగా నల్గొండ డీసీసీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా గారికి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ గారికి మరియు ప్రధాన కార్యదర్శి గా హనుమంతు వెంకటేష్ గౌడ్ గారికి మరియు కార్యదర్శి గా మద్దిమడుగు రామస్వామి గార్లను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు , న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ గార్లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ మీద నమ్మకంతో పార్టీ పెద్ద బాధ్యత ఇవ్వడం జరిగిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సారథ్యంలో, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆలోచన మేరకు రాబోయే రోజులల్లో పార్టీని పటిష్ట పరుస్తూ, వచ్చే ఎన్నికలే లక్ష్యంగా అందరం కలిసి మరోసారి విజయడంక మోగించాలని కోరారు. అదేవిదంగా ముఖ్యమంత్రి వార్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరొకమారు ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యేవిదంగా గ్రామస్థాయిలో ప్రభుత్వ పతకాలు పూర్తిస్థాయిలో అమలు అయ్యేవిదంగా కృషి చెయ్యాలని కోరారు. దేవరకొండ ఖిల్లాపై మరొక్కసారి శాసనసభ్యులు బాలునాయక్ గెలుపు పక్క అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్రే వెంకటయ్య యాదవ్,పగిళ్ల చంద్రయ్య,నక్క పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు



## చైనా గడ్డపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నారిమళ్ల ప్రవళికకు డిండిలో ఘన స్వాగతం

**- టీపీసీసీ ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు ఆధ్వర్యంలో సన్మానం**

దేవరకొండ జూలై 15 (వార్తా వేదిక సూర్య ):-

చైనాలోని ఒర్డోస్ నగరంలో ఇటీవల నిర్వహించిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో మహిళల 4x400 మీటర్ల రిలే పోటీలో భారత జట్టు తరపున అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, డిండి మండలానికి చెందిన యువ అథ్లెట్ నారిమళ్ల ప్రవళిక స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా డిండిలో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు

ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి అంతర్జాతీయ వేదికపై భారత జాతీయ పతాకాన్ని గర్వంగా ఎగురవేసిన ప్రవళిక సాధించిన విజయం ప్రతి తెలంగాణ యువతకు ఆదర్శమని అన్నారు. కష్టపడి సాధన చేస్తే ప్రపంచ స్థాయిలో కూడా విజయం సాధించవచ్చని ప్రవళిక నిరూపించిందని కొనియాడారు

మహిళల 4x400 మీటర్ల రిలేలో భారత జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకం సాధించడం దేశానికి గర్వకారణమని, ఆ జట్టులో తెలంగాణకు చెందిన నారిమళ్ల ప్రవళిక ఉండటం నల్గొండ జిల్లాకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆసియా క్రీడలు, కామన్‌వెల్త్ క్రీడలు, ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లు, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో కూడా భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు

ప్రవళిక సాధించిన ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులను కూడా ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులకు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవళిక వంటి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారులను మరింత ప్రోత్సహించి, తగిన నగదు ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలు, అత్యాధునిక శిక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తే మరెంతో మంది అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు

ప్రవళిక మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రులు నారిమాళ్ళ రాంబాబు విజయ , కోచ్ పరుశురాం, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు లు, భారత అథ్లెటిక్స్ సమాఖ్య, సహచర ఆటగాళు అందించిన ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అభినందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా దేశానికి మరిన్ని విజయాలు అందించేందుకు మరింత కష్టపడి శ్రమిస్తానని చెప్పారు

ఈ కార్యక్రమంలో ప్రముఖులు, నాయకులైన యేకుల సురేష్, బోయిన చంద్రమౌళి, మేడ సైదులు, భయ్యా శ్రీను, నారిమల్ల మల్లేష్, అవుట మల్లేష్, ఎర్ర వెంకటయ్య, నిరటి బాలరాజు, నరిమల్ల ఇద్దయ్య, చేపూరి మురళి, మరియు నారిమల్ల ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు. క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నారిమళ్ల ప్రవళికకు ఘనాభినందనలు తెలియజేశారు

## నేర నియంత్రణకు మిర్యాలగూడ పట్టణంలో తెల్లవారుజామున విస్తృత తనిఖీలు






**నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలు సీజ్**

నల్గొండ టౌన్ జులై 15 వార్త వేదిక సూర్య

జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై నిఘా పెంచేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తెల్లవారుజామున విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ రవి పర్యవేక్షణలో 1 టౌన్ సీఐ నాగభూషణ్,2 టౌన్ సీఐ సోమ నర్సయ్య,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్,ముగ్గురు సీఐల ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారి మార్గాలు, ప్రవేశ-నిష్క్రమణ ప్రాంతాలు, రద్దీ కూడళ్లు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు

ఈ తనిఖీల్లో వాహనాల రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సంచరిస్తున్న నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు,సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు

అదేవిధంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలను సేకరించారు. రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పాత నేరస్థుల కార్యకలాపాలపై కూడా పోలీసులు ఆరా తీశారు

ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ, నేర నియంత్రణ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు

మిర్యాలగూడ పట్టణంలో నేర నియంత్రణ లక్ష్యంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్




**స్టేషన్ రికార్డుల పరిశీలన -- నేర నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలపై అధికారులకు పలు సూచనలులి**

నల్గొండ టౌన్ జూలై 15 వార్తావేదిక సూర్య

నల్గొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, స్టేషన్ నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

నేర నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా పనిచేయాలని తెలిపారు

సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి, చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని పేర్కొన్నారు

పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానంపై ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు

అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన జిల్లా ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## ఘనంగా టిపిసిసి ఎస్సీ విభాగం జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఏకుల రాజారావు జన్మదిన వేడుకలు



దేవరకొండ జూలై 15 (వార్తా వేదిక సూర్య)

టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని బహుజన నాయకులు, దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, యేకుల రాజారావు గారికి మిఠాయిలు తినిపించి అభినందనలు అందజేశారు. బహుజనుల, దళితుల అభ్యున్నతికి మరియు పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

ఈ ఘనమైన జన్మదిన వేడుకల కార్యక్రమంలో ప్రముఖులు, నాయకులైన యేకుల సురేష్, బోయిన చంద్రమౌళి, మేడ సైదులు, భయ్యా శ్రీను, నారిమల్ల మల్లేష్, అవుట మల్లేష్, ఎర్ర వెంకటయ్య, నిరటి బాలరాజు, చేపూరి మురళి, మరియు నారిమల్ల ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ యేకుల రాజారావు గారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు








## స్కూటీపై వెళ్తుండగా రోడ్డుపై వాగ్వాదం.. భార్యను కాల్చి చంపిన కానిస్టేబుల్

**న్యూఢిల్లీ:** స్కూటీపై వెళ్తుండగా భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో పోలీస్ కానిస్టేబుల్ అయిన భర్త ఆగ్రహించాడు. తన వద్ద ఉన్న పిస్టల్‌తో భార్యపై కాల్పులు జరిపాడు. ఆమె పుట్టిన రోజు నాడే హత్య చేశాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. మనీష్ భాటి ఢిల్లీ పోలీస్ శాఖలో కానిస్టేబుల్. తూర్పు ఢిల్లీలోని యాంటీ ఆటో థెఫ్ట్ స్క్వాడ్‌లో అతడ్ని నియమించారు. 26 ఏళ్ల భార్య ప్రియాంక టీచర్‌గా పని చేస్తున్నది.

కాగా, కానిస్టేబుల్ మనీష్ భాటి తన భార్య ప్రియాంకతో కలిసి స్కూటీపై ప్రయాణించాడు. తూర్పు ఢిల్లీలోని కళ్యాణ్‌పురి ప్రాంతంలో ఈ దంపతులు స్కూటీపై వెళ్తుండగా వారి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మనీష్ రోడ్డు పక్కన స్కూటీ ఆపాడు. ఆ తర్వాత వారిద్దరూ గొడవపడ్డారు. ఆగ్రహించిన మనీష్ తన వద్ద ఉన్న పిస్టల్‌తో భార్య ప్రియాంకపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత స్కూటీపై అక్కడి నుంచి పారిపోయాడు.

మరోవైపు రోడ్డుపై రక్తం మడుగులో పడి ఉన్న ప్రియాంకను కొందరు వ్యక్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఒక డెలివరీ ఎగ్జిక్యూటివ్ ఆమెను లాల్ బహదూర్ శాస్త్రి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్య ప్రియాంక పుట్టిన రోజు నాడే భర్తైన పోలీస్ కానిస్టేబుల్ కాల్చి చంపాడని పోలీస్ అధికారి తెలిపారు. పరారీలో ఉన్న మనీష్ భాటిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా కోడేరు మండలం రాజాపూర్,కోడేరు గ్రామలలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

వనపర్తి జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :



ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు విలువైనదే...గడువు ముగిసేలోపు మీ ఎన్యూమరేషన్ ఫారం నింపి, సంబంధిత అధికారులకు అందజేయండి.

రా×= ఎన్యూమరేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో, అర్హులైన ఎవరి ఓట్లు పోకుండా బీఆర్ఎస్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాం) జాగ్రత్తపడాలని, ప్రజలకు సహాయపడాలని మరొక్కసారి కోరుతున్నాను

ఎస్ఐఆర్ కార్యక్రమం అత్యంత కీలకమైన అంశమని.. 'ఒక వ్యక్తికి ఒకే ఓటు' ఉండాలన్న రాజ్యాంగ స్ఫూర్తి ఆధారంగా దొంగ ఓట్లు లేకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చిన్నమారు ఇరిగేషన్ లిఫ్ట్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ల చోరీ

వనపర్తి జులై 15( వార్తా వేదిక సూర్య ) :



చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ సమీపంలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్లను చోరీ చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను బయటకు వదిలేశారు. దీంతో సుమారు రూ.14 లక్షల నష్టం జరిగినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ ఘటనతో సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై ప్రభావం పడనుంది. సమాచారం అందుకున్న ఇరిగేషన్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే ప్రాంతంలో ఇది మూడోసారి చోరీ జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థల పరిశీలనలో వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, ఇరిగేషన్ శాఖ అధికారి కవిత లైన్‌మెన్ ఈశ్వరయ్య, నరేష్, లిఫ్ట్ సిబ్బంది సాయి, రాము, తిరుపతి, లష్కర్లు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమమే లక్ష్యం..



### అంగన్‌వాడీల్లో నాణ్యతకు పెద్దపీట వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం.. నాసిరకం సరుకులు సరఫరా చేస్తే బ్లాక్‌లిస్ట్.. మహిళా ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధకు మంత్రి సీతక్క పిలుపు

హైదరాబాద్, జూలై 15 ( వార్తా వేదిక సూర్య )

బాలల సమగ్ర అభివృద్ధి, మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. సచివాలయంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పోషకాహార పంపిణీ, టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్), అంగన్‌వాడీ తొలిముద్ద (బ్రేక్‌ఫాస్ట్) పథకం, కొత్త భవనాల నిర్మాణం, మౌలిక వసతులు, నియామకాలు, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు, పాలు తదితర పోషకాహార సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. జిల్లా అధికారులు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించాలని, అక్కడే భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల హాజరు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, "అమ్మ మాట--అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విజయవంతమైన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మంజూరైన 2,500 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, అవసరమైతే మరో 2,500 నుంచి 3,000 భవనాలకు చర్యలు చేపడతామని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అంకితభావంతో పనిచేసే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, అధికారులను ఆగస్టు 15న సన్మానిస్తామని వెల్లడించారు.

అంతకుముందు తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆరోగ్య సమస్య తీవ్రంగా మారిన తర్వాత కాకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని, "వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందస్తు జాగ్రత్తే మేలు" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని మహిళా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కుటుంబం, సమాజం ఆరోగ్యానికి కూడా ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు.

# కదులుతున్న రైలులో పూజా కార్యక్రమం..



### వైరల్ వీడియోపై రైల్వే వివరణ

న్యూఢిల్లీ: కదులుతున్న రైలులోని ఒక కోచ్‌లో పూజా కార్యక్రమం నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'హనీమూన్ కోచ్' సంఘటన తర్వాత ఇది జరుగడంతో రైల్వేపై విమర్శలు వెల్లువెత్తాయి. కదులుతున్న రైలు కోచ్ నేలపై కొందరు పూజారులు కూర్చొని పూజలు నిర్వహిస్తూ కనిపించారు. తెల్లని దుస్తులు ధరించిన వ్యక్తులతో పాటు మరి కొందరు ఈ పూజలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'హనీమూన్ కోచ్' తర్వాత 'సెలూన్ కోచ్'లో పూజా కార్యక్రమాలు, భారతీయ రైల్వే ఒక సర్కస్‌లా మారుతోంది' అని కొందరు విమర్శించారు.

కాగా, 'సెలూన్ కోచ్' అనేది ఉన్నతాధికారులు, వీఐపీలు, ప్రముఖుల కోసం ఉద్దేశించిన వ్యక్తిగత, విలాసవంతమైన రైల్వే బోగీ. ఏసీతో కూడిన బెడ్ రూమ్స్, చిన్న వంటగది, లివింగ్, డైనింగ్ రూమ్స్, అటాచ్ బాత్‌రూమ్స్, టీవీ వంటి పలు సౌకర్యాలు ఉంటాయి. అయితే ఈ 'సెలూన్ కోచ్'లో ఇలాంటి మతపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఉన్నదా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు వైరల్ అయిన ఈ వీడియో క్లిప్‌పై రైల్వే శాఖ స్పందించింది. ఈ మతపరమైన కార్యక్రమం సాధారణ ప్యాసింజర్ కోచ్‌లో కాకుండా ప్రైవేట్‌గా బుక్ చేసుకున్న 'సెలూన్ కోచ్'లో జరిగినట్లు నార్తర్న్ రైల్వే పేర్కొంది. 'జూలై 8న ఐఆర్‌సీటీసీ ద్వారా ఈ సెలూన్ కార్ బుక్ చేసుకున్నారు. కమర్షియల్ బుకింగ్‌లో భాగంగా సంబంధిత వర్గం రూ.3,08,580 ముందస్తుగా చెల్లించారు. జూలై 10న న్యూఢిల్లీ నుంచి ముంబై వరకు ప్రయాణం కోసం ఈ సెలూన్ కార్‌ను '12926 పశ్చిమ్ ఎక్స్‌ప్రెస్' రైలుకు జత చేశారు' అని వివరించింది. ప్రయాణికుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంది.

అయితే ఆ 'సెలూన్ కోచ్'లో ఇలాంటి మతపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతించే నిబంధనలు ఉన్నాయా? అన్నది రైల్వే శాఖ స్పష్టం చేయలేదు.

# సర్'పై అప్రమత్తంగా ఉండాలి: రమణ

హైదరాబాద్, జూలై 15 ( వార్తా వేదిక సూర్య )



కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు సర్‌పై అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఓట్లు పోకుండా చూసుకోవాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ కోరారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సర్‌పై తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియను పరిశీలించామని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ సరిగ్గా జరగలేదని, సర్‌పై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వెల్లడించారు. ఫారాల పంపిణీ అనుకున్న విధంగా జరగాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒకే రోజు సమగ్ర కుటుంబ సర్వే చేశారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు 37 శాతం మాత్రమే ఫారాలను నింపడం పూర్తయిందని, అదనపు సమయం కావాలని బీఆర్ఎస్ కోరుతుందని అన్నారు. సర్ ప్రక్రియపై ఇప్పటికే బీఆర్ఎస్ శ్రేణుల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిందని వెల్లడించారు.

బీఆర్ఎస్ అనేక సూచనలు చేసింది: కర్నె ప్రభాకర్

బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే అనేక విజ్ఞాపన పత్రాలను ఎన్నికల సంఘానికి ఇచ్చామని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సర్ ప్రక్రియపై బీఆర్ఎస్ ఎన్నికల సంఘానికి అనేక సూచనలు చేసిందని అన్నారు. సర్‌పై పూర్తి స్థాయిలో ఎన్నికల కమిషన్ రెడీగా లేదని తెలిపారు. బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా ఉంటే ఇబ్బందులు తప్పవని, వారు ప్రతి ఇంటికి వెళ్లాలని, బీఎల్ఏలు వారికి సహకరించాలని కోరారు. దీనిపై రేపు ఎన్నికల సంఘం అధికారులను కలిసి విజ్ఞాపన పత్రం అందిస్తామని పేర్కొన్నారు. నాగర్ సాహెబ్ కుంటలో ఎండీ అస్లాం అనే వ్యక్తి తన ఓటు పోతుందనే భయంతో ఆత్మహత్య చేసుకున్నారని, ఏటూరు నాగారంలో మండల కేంద్రంలో ఫారాలు హైస్కూల్‌లో ఇవ్వాలని ఎండీవో చెప్పారని వెల్లడించారు. వీటిపై ఎన్నికల కమిషన్ పారదర్శకంగా ఉండాలని, ఫిర్యాదులపై జిల్లా స్థాయిలో సమీక్షలు జరగాలని వన్నవించారు. సర్‌పై అప్రమత్తంగా లేని అధికారులను విధుల నుంచి తప్పించాలని, అర్హుల ఓట్లు తొలగించకుండా చూడాలని ఆయన కోరారు.

ఓటు హక్కు కీలకం: వై సతీశ్ రెడ్డి, టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్

ప్రజలకు ఓటు హక్కు కీలకమని, దాదాపు 50 నుంచి 60 లక్షల మంది ఓటర్లకు నోటీసులు వెళ్లే అవకాశం ఉందని టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై సతీశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఒక్క ఓటు పోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

బాధ్యత వహించాలని అన్నారు.

హైదరాబాద్ నగరంలో సర్ కేవలం 13 శాతం అయిందని, బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లకుండా టెంట్లు వేసుకుని కూర్చుంటున్నారని ఇది సరికాదని తెలిపారు. దీనిపై బీఎల్‌వో (దీూా) లకు అవగాహన లేదని,తెలంగాణ ప్రజల ఓట్లు గాల్లో ఉన్నాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. మీడియా సమావేశంలో 'సర్' కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సుమిత్రానంద్, అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో 'స్మార్ట్' పరికరాలు వాడొద్దు

### ఎంపీలకు లోక్‌సభ సచివాలయం సూచన

**న్యూఢిల్లీ :** ఈ నెల 20 నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు హాజరయ్యే ఎంపీలు స్మార్ట్ వాచీలు, స్మార్ట్ గ్లాసులు వంటివి వినియోగించవద్దని లోక్‌సభ సచివాలయం సూచించింది. వీటి కారణంగా వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది.

ఇదేవిధంగా పార్లమెంట్ ఆవరణలో ఎంపీలు ధర్నాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు ప్రదర్శించడం, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేయకూడదని కోరింది. పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20న ప్రారంభమై, ఆగస్టు 13 వరకూ కొనసాగనున్నాయి.

## కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకున్న టీవీకే నేత..

### వీడియో వైరల్‌తో పార్టీ నుంచి బహిష్కరణ




చెన్నై: తమిళనాడులోని అధికార టీవీకే నేత పెండింగ్ బిల్లుల క్లియర్ కోసం ఒక కాంట్రాక్టర్‌ను లంచం డిమాండ్ చేశారు. ఆ లంచం డబ్బులు ఆయన తీసుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విమర్శలు వెల్లువెత్తడంతో ఆ నేతను టీవీకే బహిష్కరించింది. చెంగల్‌పట్టు జిల్లా తిరుపోరూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మాంబాక్కం పంచాయతీలో సుమారు రూ. 9.80 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని నవీన్ అనే కాంట్రాక్టర్ పూర్తి చేశారు. నిర్మాణ పని పూర్తయిన తర్వాత ఆ బిల్లులు క్లియర్ కాలేదు.

కాగా, మాంబాక్కం పంచాయతీ టీవీకే అధ్యక్షుడు, చెంగల్‌పట్టు తూర్పు జిల్లా జాయింట్ సెక్రటరీ ఎన్. వీర అలియాస్ వీరసామిని కాంట్రాక్టర్ నవీన్ సంప్రదించారు. ఆయనను తన కార్యాలయానికి పిలిపించిన వీరసామి, బిల్లులు క్లియర్ చేయడానికి తొలుత లక్ష లంచాన్ని డిమాండ్ చేశారు. రూ.75,000కు ఒప్పందం కుదరడంతో కాంట్రాక్టర్ నవీన్ మరునాడు గూగుల్ పే ద్వారా రూ. 50,000 ట్రాన్స్‌ఫర్ చేశారు.

మరోవైపు మిగిలిన లంచం డబ్బు చెల్లించేందుకు వీరసామిని ఆ కాంట్రాక్టర్ కలిశారు. అయితే రూ.2 లక్షలకు లంచం పెంచడంతో చివరకు రూ. 1.30 లక్షలకు మరో ఒప్పందం కుదిరింది. ఆ మొత్తం చెల్లించేందుకు కాంట్రాక్టర్ నవీన్ ఒప్పుకోవడంతో పంచాయతీ క్లర్క్‌కు వీరసామి ఫోన్ చేశారు. నవీన్ బిల్లులను ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత నవీన్ గూగుల్ పే ద్వారా మరో రూ. 50,000 బదిలీ చేశాడు. మిగిలిన రూ. 30,000 వీరసామి కార్యాలయంలో నగదు రూపంలో అందజేశారు.

ఈ నేపథ్యంలో టీవీకే నేత వీరసామి ఆ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ కాంట్రాక్టర్ డీఎంకే మద్దతుదారుడని టీవీకే నేత వీరస్వామి ఆరోపించారు. ఆయన తన వద్ద తీసుకున్న డబ్బును తిరిగి ఇచ్చినట్లు చెప్పారు. అయినప్పటికీ వీరసామి లంచం తీసుకున్నట్లుగా ఉన్న ఆరోపిత వీడియోపై విమర్శలు వెల్లువెత్తడంతో టీవీకే స్పందించింది. ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది.

## క్రికెట్ ఆడుతూ.. మోడల్ స్కూల్లో విద్యార్థి మృతి..!



**అంతర్గాం :** లింగాపూర్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. క్రికెట్ ఆడుతుండగా బావిలో పడిన బంతిని తీసుకునే క్రమంలో సాత్విక్(13) అనే బాలుడు మరణించాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక్ మరణంతో అతడి తల్లిందడ్రులు అయ్యో దేవుడా ఎంత ఘోరం జరిగిందంటూ గుండెలుబాదుకుంటున్నారు. అంతర్గాం మండలం రామగుండం పోలీస్టేషన్ పరిధిలోని మోడల్ స్కూల్లో జరిగిన ఈ విషాదకరమైన ఘటనతో ఉపాధ్యాయులు, విద్యార్థులు షాక్‌లో ఉండిపోయారు.

ఎన్టీపీసీ ఖాజిపల్లికి చెందిన సాత్విక్ లింగాపూర్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం స్కూల్ ఆవరణలో తోటి విద్యార్థులతో కలిసి అతడు క్రికెట్ ఆడుతుండగా బంతి స్కూల్ ప్రహారి గోడ అవతల పడింది. బంతిని పట్టుకోవడానికి ప్రయత్నించిన సాత్విక్ స్కూల్ ప్రహార గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తూ అతడు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడిపోయాడు.

సాత్విక్ బావిలో పడడం గమనించిన స్నేహితులు, తోటి విద్యార్థులు సుశాంత్, వర్షిత్‌లు.. అతడిని కాపాడానికి బావిలోకి దిగారు. వారు ప్రయత్నం చేసినప్పటికి సాత్విక్ నీటిలో మునిగి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న లింగాపూర్ గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు బావిలోంచి సాత్విక్ మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మోడల్ స్కూల్ ఎదుట భారీ సంఖ్యలో నిరసనకు దిగారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 57
గురువారం
16, జూలై 2026



## అటెండెన్స్ విజేతలకు నగదు బహుమానం అందజేత

**కొల్లాపూర్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**
కొప్పునూర్ హైస్కూల్ లో తెలుగు టీచర్ రాఘవేంద్ర ప్రతి సంవత్సరం తన బర్త్ డే రోజున ఆ ఇయర్ అటెండెన్స్ ఫస్ట్ విన్నర్స్ కి నగదు బహుమానం అందిస్తుంటాడు.గత అకాడమిక్ ఇయర్(2025-26) విజేతలైన తగరం.లోకేష్ ౘ బక్కి.మేఘరాజు విద్యార్థులకి +ఎవీ మీనాక్షి చేతుల మీదుగా నగదు బహుమానం అందజేశాడు.ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్కూల్ కి రావాలని కోరారు.కార్యక్రమంలో టీచర్స్ బృందం ౘ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా బాలు యాదవ్ ఎంపిక

### ఎమ్మెల్యే ను కలిసిన అధికారులు

**మహబూబ్ నగర్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం టీజీఓ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా బాలు యాదవ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా టీజీఓ అధ్యక్షుడు ఎస్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, అలాగే టీజీఓ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఎంపిడిఓ కరుణ శ్రీ, టీజీఓ ఉపాధ్యక్షులు తానాజి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, రమేష్, నర్సింహా రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దివిటిపల్లి ఐటి పార్క్ లో సిక్యూపిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### అమర రాజా కంపెనీని వీక్షించిన స్థానిక ఎమ్మెల్యే మంత్రులు,మేయర్

**మహబూబ్ నగర్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**




మహబూబ్ నగర్ జిల్లాలోని దివిటిపల్లిలో ఐటీ పార్క్‌లో సిక్యూపి అమర రాజా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నూతన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ సిక్యూపిని ప్రారంభోత్సవ వేడుక ఈ రోజు అత్యంత ఘనంగా జరిగింది. దివిటిపల్లి ఐటి పార్క్ లో ఆవిష్కరించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో కలిసి అమర రాజా కంపెనీని వీక్షించిన స్థానిక ఎమ్మెల్యే మంత్రులు మరియు మేయర్ గుమ్మల మమత ఈ గిగా కారిడార్ ఏర్పాటుతో మన ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతి మరింత వేగవంతం అవ్వడమే కాకుండా, రాబోయే రోజుల్లో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణకు ఇది మరొక గొప్ప మైలురాయి అన్నారు.

# తెలంగాణను కరువు ప్రాంతంగా ప్రకటించాలి




### సీపీఐ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్

### ఎల్ నినో ప్రభావంతో అడుగంటిన జలాశయాలు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు

**నాగర్‌కర్నూల్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణను తక్షణమే కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎమ్.డి. ఫయాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి మాట్లాడారు.

రాష్ట్రంపై 'ఎల్ నినో' ప్రభావం తీవ్రంగా ఉందని, దీనివల్ల వర్షపాతం గణనీయంగా తగ్గిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు లేక వ్యవసాయ క్షేత్రాలన్నీ బోసిపోగా... చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు పూర్తిగా అడుగంటాయని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా ప్రమాదకర స్థాయికి పడిపోతుండటంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులను ఆదుకోవాలి.. నిపుణుల కమిటీ వేయాలి

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్పందించి, తెలంగాణను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఫయాజ్ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. "రైతులు ఇంత పెద్ద విపత్తును ఎదుర్కొంటుంటే, ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, సవాళ్లు-ప్రతిసవాళ్లతో కాలయాపన చేయడం సరికాదు" అని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నిపుణులతో ఒక కమిటీని వేసి, రాబోయే కరువు విపత్తును ఎలా ఎదుర్కోవాలో ప్రణాళికలు సిద్ధం చేయాలని, లేనిపక్షంలో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు, ఆకలి చావుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త పిలుపులో భాగంగా... ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నట్లు ఫయాజ్ వెల్లడించారు. పాదయాత్రల అనంతరం ప్రజల వద్ద నుంచి స్వీకరించిన సమస్యలను తీసుకొని పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు ఉంటుందని తదనంతరం సెప్టెంబర్ ఒకటో తేదీన ఢిల్లీ చలో అనే నినాదంతో దేశవ్యాప్తంగా 10 లక్షల మందితో ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు

"కేంద్రంలోని మోదీ సర్కారు కేవలం కులం, మతం పేరుతో రాజకీయం చేస్తూ దేశాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టేసింది. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. నిరుపేదల ఇళ్లను కూల్చడంపై ఉన్న శ్రద్ధ, అర్హులకు ఇళ్లు నిర్మించి ఇవ్వడంపై ప్రభుత్వానికి లేదు."

అని ఫయాజ్, విమర్శించారు

పరస్పర విమర్శలు, రాజకీయ దూషణలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకపోతే ప్రజలు అధికార ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.


ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జీ, రాష్ట్ర సమితి సభ్యులు కె. కేశవ గౌడ్, జిల్లా సమితి సభ్యులు పి. కృష్ణాజీ, మర్యాద వెంకటయ్య, బాలపీర్, కొత్త రామస్వామి, గాలెన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో బాలికల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే ,మంత్రులు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**మహబూబ్ నగర్ జులై 15 (వార్తా వేదిక సూర్య ) :**
మహబూబ్ నగర్ జిల్లాలోని కొత్తకోటలో బాలికల పాఠశాల ప్రారంభోత్సవం ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం, పేదల తిరుపతి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటెడ్ కారిడార్ కు 110 కోట్లు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ మంజూరు చేయడంతో పాటు మా ప్రాంతానికి బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ రావడానికి కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు. కొత్తకోట పట్టణంలో డిగ్రీ కాలేజ్, ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్, దేవరకద్ర, కొత్తకోటలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ లు, మూసాపేట, అడ్డాకులలో రెసిడెన్షియల్ హాస్టల్ లు మంజూరు చేయాలి. కొత్తకోట పట్టణంలోని 30 పడకల హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేట్ చేయాలి. కొత్తకోటలో ఎస్సీ, బీసీ హాస్టల్ లను, కొత్తకోట, దేవరకద్రలో ఫైర్ స్టేషన్స్ మంజూరు చేయాలి. కొత్తకోట మున్సిపాలిటీ భవనం కోసం అదనంగా ఐదు కోట్ల నిధులు మంజూరు మరియు కొత్తకోటలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం కోసం 20 కోట్ల నిధులు అదేవిధంగా నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం 100 కోట్లు నిధులు మంజూరు చేయాలి. శంకర్ సముద్రం ఆర్ అండ్ ఆర్ సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

అదేవిధంగా ముఖ్యమంత్రి ఇచ్చిన ౚట మేరకు ఈ నెలాఖరుకు పాలమూరు - రంగారెడ్డి మొదటి పంపు ట్రయల్ రన్ చేస్తామని చెప్పి, మొదటి పంపు ట్రయల్ రన్ పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి దక్కుతుందని ప్రశంసించారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ ఏ స్థాయిలో పతనమైందో చెప్పేందుకు కొత్తకోట బాలికల పాఠశాలనే ఉదాహరణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విద్యా ర్యాంకింగ్ లలో దేశంలో చిట్టచివరన ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థల్లో తెచ్చిన సమూల మార్పుల కారణంగా విద్యా ర్యాంకింగ్ లలో తెలంగాణ రాష్ట్రం 18వ స్థానానికి చేరిందని తెలిపారు. విద్యా ర్యాంకింగ్ లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ముఖ్యంగా పాలమూరు జిల్లా పై, ఈ ప్రాంతం (కొత్తకోట) పై తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలియజేశారు.



## మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



## హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ ఆధ్వర్యంలో

**నాగర్ కర్నూల్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే కృష్ణ ఆధ్వర్యంలో ఐ సి టి సి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే. కృష్ణ మాట్లాడుతూ

ముఖ్యంగా చెంచు ఆవాసలలో, మారుమూల గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ఈ శిబిరాలలో హెచ్ఐవి ఇన్ఫెక్షన్స్ సోకే అవకాశం గల వలస కార్మికులకు , లారీ డ్రైవర్లకు , నిర్మాణ కార్మికులకు తప్పనిసరిగా హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించను సూచించారు. నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) సూచించిన 95-95-95 కార్యక్రమ లక్ష్యాల సాధనలో విశిష్ట ప్రతిభ సాధించడంలో

సమిష్టిగా పనిచేసిన

నాగర్ కర్నూల్ జిల్లా లోని కౌన్సిలర్లు ,ల్యాబ్ టెక్నీషియన్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ కే .రవికుమార్, జిల్లా దిశా మేనేజర్ రమేష్ కుమార్, డిడిఎం సాయికుమార్,ఝ రవీందర్ రెడ్డి వివిధ జిల్లా ఆస్పత్రి ,తాలూకా ఆసుపత్రుల కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు


## రగులుతున్న పీవోకే

### 40 రోజులుగా ఆందోళనలు

### ఇప్పటికే పదుల సంఖ్యలో అమాయక పౌరులు మృతి

### 38 డిమాండ్ల సాధనకు పట్టుబడుతున్న జేఏఏసీ

**ఇస్లామాబాద్, జూలై 15: ( వార్తా వేదిక సూర్య )**



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) సమస్య రావణ కాష్టంలా రగులుతూనే ఉంది. వివిధ డిమాండ్ల సాధనకు గత 40 రోజులుగా ఆందోళనలతో అట్టుడుకుతున్నా.. పదుల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందినా.. అటు ప్రభుత్వం కానీ, ఇటు ఆందోళనకారులు కానీ దిగి రావడం లేదు. తమ 38 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచామని, వాటిని తప్పక నెరవేర్చాల్సిందేనని, అప్పటివరకు ఆందోళనను విరమించేది లేదంటూ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) స్పష్టం చేసింది.

ఇస్లామాబాద్ పాలనను తాము అంగీకరించమని, తమ హక్కులను గౌరవించకపోతే వేరే మార్గాలను చూసుకోవాల్సి వస్తుందని కూడా ఆందోళనకారులు ఇప్పటికే హెచ్చరించారు. సుమారు నెలన్నర నుంచి జరుగుతున్న ఆందోళనల కారణంగా మార్కెట్లు మూతపడ్డాయి. ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించాయి. వేలాది మంది ఆందోళనకారులు డిమాండ్ల సాధనకు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.

ఆందోళనకారుల 38 డిమాండ్ల పట్టికలో పలు అంశాలు ఉన్నప్పటికీ ప్రధానంగా విద్యుచ్ఛక్తి వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. పీవోకేలో తయారవుతున్న జల విద్యుత్‌ను తయారీ ధరకే స్థానికులకు అందజేయాలని వారు కోరుతున్నారు. మంగ్లా డ్యామ్ లాంటి ప్రాజెక్టుల నుంచి వచ్చే రాయితీలను నేరుగా ఆ ప్రాంతానికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అదనపు పన్నులు, ఇంధన సర్దుబాటు చార్జీలు, విద్యుత్ బిల్లుల్లోని సర్‌చార్జీలు తొలగించాలని, విద్యుత్ కోతలను ఆపాలన్నది వారి డిమాండ్లు. అలాగే గోధుమ పిండి ధరలను గిల్గిట్ బాల్టిస్థాన్‌తో సమానం చేయడం, చక్కెర, వంటనూనె, ఇతర నిత్యావసరాలను తక్కువ ధరకు ఇవ్వాలని, రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పీవోకే అసెంబ్లీలో రిజర్వ్ చేసిన 12 స్థానాలను రద్దు చేయాలని, ఆందోళనకారులపై ఉగ్రవాద కేసులను రద్దు చేయాలన్నది జేఏఏసీ డిమాండ్లు. వీటిపై ఇప్పటికే పాకిస్థాన్ ప్రభుత్వం.. ఆందోళనకారులతో చర్చలు జరిపింది. అయితే ఏ అంశంపై కూడా ఇంతవరకు ఎలాంటి ఒప్పందం జరుగలేదు.

పీవోకే ఆక్రమిత భూభాగం: ఉద్యమనేత

'పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ స్వతంత్ర ప్రాంతం కాదు.. వివాదాస్పద ప్రాంతం కూడా కాదు, ఇది ఆక్రమణకు గురైన భాభాగం' అని పీవోకే నిరసన ఉద్యమ నేత సర్దార్ అమన్ ఖాన్ పేర్కొన్నారు. రావల్‌కోట్‌లోని ఈద్గా గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'ఇది వివాదాస్పద ప్రాంతం కాదు.. ఇది ఆక్రమిత ప్రాంతం' అని సభికుల హర్షధ్వానాల మధ్య ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ఇప్పటికే ఈ ప్రాంతానికి ఆహారం, ఔషధాల సరఫరాను గత మూడు వారాలుగా నిలిపివేసిందని ఆరోపించారు. ఈ సందర్భంగా తమకు మానవతా సహాయం అందించాలని నియంత్రణ రేఖ వెంబడి ఉన్న వారితో పాటు భారత దేశానికి విజ్ఞప్తి చేశారు.

# బ్రహ్మర్షి పత్రీజీ సినిమా గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ జులై 15 ( వార్తా వేదిక సూర్య ) :**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మర్షి పత్రీజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన బ్రహ్మర్షి పత్రీజీ సినిమా ఈ నెల19వ తేదీన విడుదల కానున్న గోడ పత్రికను ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రహ్మర్షి పత్రీజీ జీవితాన్ని సినిమా రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. పత్రీజీ జీవిత చరిత్రను చిత్రంగా రూపొందించిన దర్శక నిర్మాతలను అభినందిస్తూ, పత్రీజీ ఆధ్యాత్మిక రంగంలో చేసిన సేవలు అపారమని కొనియాడుతూ, ధ్యానం ద్వారా వ్యక్తి ఆత్మశాంతిని పొందడమే కాకుండా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని వివరించారు. పిరమిడ్ ధ్యాన ఉద్యమానికి శ్రీకారం చుట్టిన బ్రహ్మర్షి పత్రీజీ, ప్రపంచవ్యాప్తంగా ధ్యానాన్ని విస్తరింపజేసిన మహనీయ ఆధ్యాత్మిక గురువుగా నిలిచారని ఆయన అన్నారు. ఇలాంటి చిత్రాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత పత్రీజీ బోధనలను అనుసరించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజంలో శాంతి, సౌహార్దత పెంపొందించడంలో పత్రీజీ చూపిన మార్గం ఎంతో ప్రాముఖ్యత కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంపీ ప్రవీణ్ కుమార్, పిరమిడ్ స్పిరిచువల్ కార్యవర్గ సభ్యులు వీరేశం, రాము, శ్రీనివాస్, చందు, స్థానిక నాయకులు, ప్రతినిధులు



మరియు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- హై కోర్టు న్యాయవాది
మిర్యాల రవీందర్





**రామన్నపేట జూలై 15 ( వార్త వేదిక సూర్య ) :** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందుకు గురువుల సహకారం చదువులో తప్పక అవసరమని గురువు లేని విద్య గుడ్డి విద్య అని, క్రమశిక్షణ పట్టుదల తో బాగా చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు ఊరికి ఎంతో పేరు తెచ్చిన వారవుతారని ప్రముఖ హై కోర్టు న్యాయవాది మిర్యాల రవీందర్ సతీమణి జడ్చర్ల డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ గంజి సుకన్య అన్నారు. మునిపంపుల వాస్తవ్యులు మిర్యాల రవీందర్ తల్లిదండ్రులు మిర్యాల హరి గోవింద్ - జయ లక్ష్మీ సౌజన్యం తో మునిపంపుల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు 700 నోటు పుస్తకాల ను పంపిణీ చేసారు. ముఖ్య అతిథి సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ ఉత్తమ పౌరులు గా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని విద్యార్థులకు సూచించారు. మునిపంపుల లో చదువుకున్న ఉన్నత స్థాయిలో ఉన్నవారు మన విద్యార్థుల కోసం ఇలా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు . పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఇంకా 4దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం రవీందర్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి, ఎ ఎ పి సి చైర్మన్ బతిని వెంకటమ్మ, వార్డ్ మెంబర్ యదాసు లక్ష్మణ్, సేవా భారతి సంస్థ చైర్మన్ మన్నే పద్మా రెడ్డి, మాజీ సర్పంచ్ యదాసు యాదయ్య, మాజీ ఏం పి టీ సి గాదె పారిజాత, పాఠశాల టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం, కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**ఆత్మకూరు (ఎం), జూలై 15, (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించిన ఆయన, తొలుత ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించారు. పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయ హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ పథకం ఇంజినీరింగ్ కన్సల్టెంట్ ఎస్. శ్రీనివాస్‌ను వెంటనే డీఆర్‌డీఏ కార్యాలయానికి సరెండర్ చేయాల్సిందిగా ఎంపీడీఓను ఆదేశించారు. ఆ తర్వాత కేజీబీవీ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన నాణ్యత, వసతులపై విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని సూచిస్తూ, కిచెన్ షెడ్ నిర్వహణ, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, విద్యా వాతావరణం కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పల్లివాడ లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టపనకు శంకుస్థాపన



**రామన్నపేట జూలై 15 ( వార్త వేదిక సూర్య ) :** మంగళవారం రోజున రామన్నపేట మండలం లోని పల్లివాడ గ్రామంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పావురాల మచ్చ గిరి, స్థలదాత సయ్యద్ ఖాజా బాబు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ కడారి సత్తయ్య, మాజీఉప సర్పంచ్ కల్లూరి నాగేష్, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మంద చంద్రయ్య,యువజన సంఘం అధ్యక్షులు మల్లెపాక నరసింహ,యువజన సంఘం పెద్దలు,మేకల లచ్చయ్య, మేడి మల్లేశం, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థలదాత అయిన సయ్యద్ కాజా బాబు కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.




## ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య లేని వార్డుగా మారబోతున్న 22వ వార్డు

- కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్



**భువనగిరి టౌన్ జూలై 15(వార్త వేదిక సూర్య ) :** పురపాలక 22వ వార్డు పరిధిలోని పోచమ్మవాడ ఇందిరానగర్ మధ్యలో నిరుపయోగంగా ఉన్న బోరు మోటారును రిపేరు చేయించి బుధవారం ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా వార్డులో నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే కుంభం కోరాగా వెంటనే సమస్యను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా కృషి చేయాలనీ ముఖ్యంగా నీటి అవసరాలకు ప్రత్యేక నిధులు సైతం మంజూరు చేస్తామని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ముఖ్యంగా భువనగిరి పురపాలక 22వ వార్డులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తొందర్లోనే నీటి సమస్య లేని వార్డుగా 22వ వార్డు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, బుషపాక మనీష్, పడిగల రమేష్, పడిగల అనిల్, బట్టె వరుణ్, మునిసిపల్ సిబ్బంది కృష్ణ. సహదేవ్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరిని సన్మానించిన జర్నలిస్టులు



**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జూలై 15:** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు యాదగిరిని బుధవారం జిల్లా జర్నలిస్టులు శాలువా కప్పి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పోరాడతానని, ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, గృహ స్థలాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు డి.శ్రీకాంత్, దొంతి మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మండుతున్న ఎండలు.. ఎండుతున్న మొక్కలు



**మోత్కూరు, జూలై 15 (వార్త వేదిక సూర్య);** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మండలాలల్లో గత 15 రోజులుగా వర్షాలు కురవకపోవడంతో పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సుమారు 20 రోజుల క్రితం కురిసిన వర్షాలను ఆసరాగా చేసుకొని రైతులు పత్తి విత్తనాలు వేశారు. మొలకెత్తిన పత్తి మొక్కలకు అనంతరం వర్షాలు లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో మొక్కలు వాడిపోతున్నాయని ఆయా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రెండు, మూడురోజుల్లో వర్షాలు కురవకపోతే పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ,వ్యవసాయ శాఖ ద్వారా పత్తి పంటలను పరిస్థితిని పరిశీలించి అవసరమైన సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఆపదలో అండగా నిలిచే..

**మోత్కూరు, జూలై 15;(, వార్త.వేదిక సూర్య ):** మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన తొంట ఉష అనే మహిళ గత ఏడాది కాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ రాష్ట్రం లో అనేక ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. ఎక్కడ తన ఆరోగ్యం బాగు కావడం లేదని... అంత్యంత దయనీయంగా ఉండటంతో చివరికి మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థను ఇటీవల ఆ కుటుంబ సభ్యులు ఆశ్రయించారు..

ఈ విషయాన్ని తెలుసు కున్న ఆ సంస్థ సభ్యులు బాధితురాలు ఉషను తొలుత భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో సుమారు 25 రోజుల పాటు ఉషకు సంస్థ సభ్యులైనా డాక్టర్ కృష్ణ శివ రాము ఆధ్వర్యంలో మెరుగైన వైద్య చికిత్స అందించారు. ప్రస్తుతం తొంటఉష ఆరోగ్య పరిస్థితి మెరుగు పడటంతో సంస్థ నుంచి ఏర్పాటుచేసిన అంబులెన్స్ ద్వారా బుధవారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్న ఆమె పరిస్థితిని గమనించి మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ పక్షాన 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచింది.

ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్ మాట్లాడు తూ ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య సహాయం, ఆర్థిక చేయూత అందిస్తూ మాతృదేవోభవ పితృదేవోభవ మానవత సేవలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.



## అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మోత్కూరు, జూలై 15 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లందాసు అంజయ్య, మంగళవారం రాత్రి ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 11000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుషిపాక నర్సింహ్మా, సింగిల్ విండో డైరెక్టర్ కారు పోతుల ముత్యాలు, మాజీ సర్పంచ్ సూధగాని పాండు ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు బట్టు మత్స్యగిరి, నకిరేకంటి రామ నర్సయ్య, బత్తిని తిరుమలేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు మార్కెట్ కమిటి షాపులను 22 బహిరంగ వేలం



**మోత్కూరు, జూలై 15 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు నూతనంగా నిర్మించిన 10 కమర్షియల్ షాపులను ఒక సంవత్సరం పాటు అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు ఈ నెల 22న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణాలను నిర్వహించుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు టెండర్ షెడ్యూల్ ఫారాలు రూ.500 చొప్పున జూలై 15 నుంచి 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పనివేళల్లో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని,. జూలై 22 ఉదయం 11 గంటలకు ప్రాంతీయ ఉప సంచాలకులు (మార్కెటింగ్), వరంగల్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించను న్నామన్నారుదరఖాస్తుదారులు టెండర్ ఫారంతో పాటు రూ.10,000 ఈఎండీని (డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో) "కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మోత్కూరు" పేరిట సమర్పించాలని. ఈఎండీ లేకుండా దరఖాస్తులను స్వీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. మొత్తం 10 షాపులకు జనరల్ కేటగిరీకి 4, బీసీకి 3, ఎస్సీకి 2, ఎస్టీకి 1 షాపు కేటాయించనున్నట్లు తెలిపారు.. నియమ నిబంధనలు, ఇతర వివరాల కోసం మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు 7330733613, 7330733614 ఫోన్ నంబర్లకు సమాచారం పొందవచ్చని తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 57 || గురువారం జులై 16, 2026 ||




# త్వరలో ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం




**భువనగిరి టౌన్ జూలై 15 వార్త వేదిక సూర్య :** భువనగిరి విద్యానగర్‌లోని ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోపీజన వల్లభ మందిరం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం జూలై 17వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 3:30 గంటలకు వైభవంగా నిర్వహించబడనున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. రథయాత్ర హైదరాబాద్ చౌరస్తా నుండి ప్రారంభమై భువనగిరి ప్రధాన వీధుల గుండా ప్రయాణించి, విద్యానగర్, వైఎస్సార్ విగ్రహం వెనుకనున్న ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోపీజన వల్లభ మందిరం వద్ద ముగుస్తుంది.రథయాత్ర సందర్భంగా హరినామ సంకీర్తనం, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, భక్తి సంగీత కార్యక్రమాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడతాయి. అలాగే పాల్గొనే భక్తులందరికీ మహా ప్రసాదం (అన్న ప్రసాదం) ఉచితంగా పంపిణీ చేయబడుతుంది.శ్రీ జగన్నాథ రథయాత్ర ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడే ఆధ్యాత్మిక మహోత్సవం. రథాన్ని లాగడం, శ్రీ జగన్నాథ స్వామివారి దివ్య దర్శనం పొందడం, హరినామ సంకీర్తనలో పాల్గొనడం అత్యంత మంగళప్రదమని వేద శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ మహోత్సవంలో భువనగిరి మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారి కృపను పొందాలని ఇస్కాన్ భువనగిరి ప్రతినిధులు హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

# 25వ వార్డు లో బస్తి దవాఖాన ఏర్పాటు

**- 25వ వార్డు బెండే స్వరూప లాల్ రాజ్ వినతి, ఎంపీ చామల హామీ**



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-** భువనగిరి పట్టణము లోని 25 వ వార్డులో పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవడానికి బస్తి దావఖన ఏర్పాటుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.. బుధవారం 25వ వార్డు కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్ ఆయనను కలిసి ఈ మేరకు బస్తి దావఖానా ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు వార్డులో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నదని, ఈ స్థలంలో బస్తి దావఖానా మంజూరి చేసి, భవనం నిర్మాణం కు నిధులు మంజూరి చేయాలని కోరారు పేద వర్గాలు ఎక్కువగా నివసించే 25వ వార్డులో బస్తి దావఖన ఏర్పాటు ద్వారా వైద్యం అందుబాటులోకి వస్తుందని కోరారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ కౌన్సిలర్ లు పాల్గొన్నారు




# గ్రామీణ విద్యార్థులకు ఐఓసీఎల్ సేవలు అమోఘం

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**





**భువనగిరి టౌన్ వార్త వేదిక సూర్య జూలై 15 :** బుధవారం భువనగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఐఓసీఎల్, నిర్మాణ్ సంస్థల ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ ల్యాబ్‌తో పాటు పలు మౌలిక సదుపాయాలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు అందించేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.రూ.3.65 కోట్ల వ్యయంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు.మోడల్ స్కూళ్లలో ఐ-స్పార్క్ ల్యాబ్‌లు. బంకర్ బెడ్స్. సోలార్ ఫెన్సింగ్, మెష్ డోర్లు, కిటికీలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం అభినందనీయ మన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి.వారు కోరుకున్న రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేష న్.నిర్మాణ్ సంస్థలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని ఎర్కొంటూ.సంస్థల ప్రతినిధులను అభినందించారు.ఐఓసీఎల్ ప్రతినిధులు ఎలిమరన్.కైలాష్ కాంత్ మాట్లాడుతూ ప్రభుత్వంతో కలిసి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు అనురాధ, నీరజ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో తమ వంతుసహకారం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేష్ చిస్తీ, సెక్టోరియల్ అధికారులు సీహెచ్ రాధ, పెసరు లింగారెడ్డి, మండల విద్యాధికారి సీహెచ్ రంగరాజన్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి

**- మున్సిపల్ కమీషనర్ నర్సయ్య**



**మోత్కూరు, జూలై 15 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ (సర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన తన సిబ్బందితో సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్ ప్రక్రియ లో ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని బి ఎల్ ఓ లకు సూచించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం!

**- వాహనదారులకు**

**మోటకొండూరు పోలీసుల అవగాహన**




**మోటకొండూరు,జులై 15(వార్త వేధిక సూర్య):-** రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్పుడే ప్రమాదాలను నివారించగలమని మోటకొండూరు ఎస్సై డి అశోక్ సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం మోటకొండూరు మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో 'రోడ్ సేఫ్టీ' (రోడ్డు భద్రత) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ వాహనదారులతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. అతివేగంగా వెళ్లడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడటం లాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు పలువురు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ అధ్యక్షుడి పట్టణ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం



**భువనగిరి టౌన్ జూలై 15 వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయిలో పార్టీ విస్తరణ,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేర్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని, రాబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పట్టణంలోని ప్రతి బూత్‌ను మరింత బలోపేతం చేసి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.సమావేశంలో మాజీ పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు, దుర్గపతి లక్ష్మీనారాయణ,జిల్లా కార్యదర్శి మేడికోటేష్, కోళ్ల బిక్షపతి,పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణా రెడ్డి, కొల్లోజు శ్రవణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్ళబండి కృష్ణాచారి,ఉడుత భాస్కర్,కొలుచెలిమ మల్లిఖార్జున్,గాయపాక పృథ్వీ, కారుపాటి రాజు,బండారు శివ,మంగు నరసింహ రావు,ఆకుతోట రాము,తాడూరి రాజ్ కుమార్,కలకొండ రాము,మోర్చాల అధ్యక్షులు, వివిధ శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి యూనిఫామ్స్ అందజేత



**మోత్కూరు, జూలై 15 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో బుధవారం మున్సిపల్ కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బందికి యూనిఫామ్స్ పంపిణీ చేశారు. మున్సిపల్ సిబ్బందికి గ్లౌజులు, మాస్కులు ,సబ్బులు పనిముట్లను కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది తమ విధుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. వార్డులలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఏ.మహేష్, సిబ్బంది వెన్నెపూసల రమేష్, బాసాని లక్ష్మణ్, నల్ల శ్రీను, మాగి భిక్షం, చెడిపల్లి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**